తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్త పత్రిక
30-07-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 172
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం

- లోక్ సభలో మూజువాణి వోటుతో ఆమోదం
- విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం
- పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్ గాంధీకి అవగాహన లేదన్న జితేంద్ర సింగ్



3

## అది నిరసన కాదు.. భావ వ్యక్తీకరణ

- విద్యార్థుల నిరసనలపై లోక్‌సభలో రాహుల్
- పేపర్ లీక్‌పై బీజేపీ ఎంపీల పిల్లలనే అడగండి చెబుతారు
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలో విమర్శలు
- రాహుల్ వ్యాఖ్యలపై అధికార పార్టీ ఎంపీల ఆగ్రహం



3

## పేపర్ లీక్ లకు పాల్పడే వారికి కఠిన శిక్షలు

- బిల్లు పాస్ కావడంతో విద్యార్థులకు అమిత్ షా అభినందనలు



3

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- అత్యవసర పరికరాలతో పాటు సిబ్బందికి సేఫ్టీ కిట్లు, లైఫ్ జాకెట్లు తప్పనిసరి
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్

హైదరాబాద్, జూలై 29 (సిరి న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. రానున్న మూడు రోజుల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బుధవారం మింట్ కాంపౌండ్ నుంచి సీఈలు, ఎస్ఈలు, డీఈలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా, ప్రజలు, సిబ్బంది భద్రత, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని స్థాయిల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎండీ స్పష్టం చేశారు. ఎక్కడైనా విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లినా, సరఫరా నిలిచిపోయినా అధికారులు వెంటనే స్పందించి, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలని ఆదేశించారు. వర్షాలు, బలమైన ఈదురుగాలుల సమయంలో

మిగతా 2వ పేజీలో..



## ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాం
- పారదర్శకంగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఢిల్లీలో ముగిసిన టీపీసీసీ సమన్వయ కమిటీ భేటీ

న్యూఢిల్లీ, జూలై 29, (సిరి న్యూస్) : భారత ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి పౌరుడి ఓటు హక్కే మూలస్తంభమని, అర్హుడైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా

మిగతా 2వ పేజీలో..

## విద్యుత్ షాక్ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంపు!

- రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంపు
- టీజీఈఆర్సీ ఆదేశాలతో కీలక నిర్ణయం తీసుకున్న టీజీఎస్పీడీసీఎల్
- ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి ఉత్తర్వులు
- బాధిత కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా

హైదరాబాద్, జూలై 29 (సిరి న్యూస్): తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న సాధారణ ప్రజల కుటుంబాలకు ప్రభుత్వం భారీ ఆర్థిక భరోసా కల్పించింది. విద్యుత్ షాక్‌తో మృతిచెందిన శాఖేతర వ్యక్తుల కుటుంబాలకు ఇప్పటివరకు అందిస్తున్న

మిగతా 2వ పేజీలో..



## వాయుగుండం ప్రభావం.. పలు జిల్లాల్లో వర్షాలు

2

- మూడ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం



## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

- పర్యావరణ అనుమతులు చెల్లుబాటు
- సుప్రీంకోర్టులో ఉపశమనం

న్యూఢిల్లీ, జూలై 29 , (సిరి న్యూస్): తెలంగాణలోని పాలమూరురంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా

మిగతా 3వ పేజీలో..

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండగ

- 48మందికి గ్రేడ్-3, ఇద్దరికి గ్రేడ్-2, ఒకరికి గ్రేడ్-1 ఈవోలుగా పదోన్నతి
- 15మంది అర్చకులకు/కుటుంబ సభ్యులకు రిటైర్మెంట్, గ్రాట్యుటీ, వివాహ రుణం
- ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్న మంత్రి సురేఖ

హైదరాబాద్, జూలై 29, (సిరి న్యూస్) : దేవాదాయ శాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో, వారికి దక్కాల్సిన ప్రయోజనాలను అందించడంలో ఎప్పుడూ ముందుంటామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దేవాదాయశాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే

మిగతా 3వ పేజీలో..





## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

- వారి హయాంలోనే కట్టడం.. కూలడం చూశాం
- దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు
- ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్

2

## కర్ణాటక సీఎం డీకేతో ఉత్తమ్ భేటీ



2

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ



- పార్టీ అగ్రనేత మిసిర్ బెస్రా అరెస్ట్
- 141 కేసుల్లో నిందితుడు..
- రూ.2కోట్ల రివార్డు

2

# కర్ణాటక సీఎం డీకేతో ఉత్తమ్ భేటీ

**ఢిల్లీ, జూలై 29 , (సిరి న్యూస్):**

ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుంగభద్ర, కృష్ణ నదీ జలాలు, అంతర్రాష్ట్ర జల అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ ఆయనతో కీలకంగా చర్చించారు.



## కాళేశ్వరంపై కెటిఆర్

# మాటలు సిగ్గుచేటు

**న్యూఢిల్లీ, జూలై 29 , (సిరి న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఫ్లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

## వాయుగుండం ప్రభావం..

# పలు జిల్లాల్లో వర్షా లు

**హైదరాబాద్, జూలై 29 , (సిరి న్యూస్):**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తర ఒడిశా, గంగానది పశ్చిమ బెంగాల్ ప్రాంతాలపై కేంద్రీకృతమై పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో మూడ్రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొంది. అటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో మెదక్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు చెప్పారు. ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 9.64 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 8.11 సెం.మీ, మెదక్‌లో 7.68 సెం.మీ, శంకరంపేటలో 6.71 సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా పాలెంలలో 6.90 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 6.14 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు వివరించారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, గురు, శుక్రవారాల్లోనూ బలమైన గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ నినో కారణంగా జూన్, జూలైలో 49 సెం.మీ లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి.

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షా లు**

నిజామాబాద్ : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాత్రి నుంచి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకల్లోకి వరద పెరుగుతోంది. సిరికొండ మండలంలో కప్పల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహానికి అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయింది. భారీ వర్షాలతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. గత 24 గంటల్లో ప్రాజెక్టులోకి 6585 క్యూసెక్కుల వరద నీరు చేరింది. పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు, 17.802 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1395.40 అడుగులు, 7.139 టీఎంసీలుగా నమోదైంది. గత ఏడాది ఇదే రోజు ప్రాజెక్టులో నీటిమట్టం 1391.25 అడుగులు, 4.597 టీఎంసీలుగా ఉన్న విషయం తెలిసిందే. అటు మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు కూడా వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రాజెక్ట్ ఇన్ ఫ్లోలో 27,000 క్యూసెక్కులు, ఔవుట్ ఫ్లోలో 28,000 క్యూసెక్కులుగా ఉంది. అలాగే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 318.516 వి□టర్లకు గాను ప్రస్తుత నీటి మట్టం 317.240 వి□టర్లకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి సామర్థ్యం 7.17 టీఎంసీలుగా నమోదైంది. వరద ప్రవాహం నేపథ్యంలో ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లో పది య□నిట్లలో 395 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.



# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

**భద్రాచలం, జూలై 29, (సిరి న్యూస్):**

జార్ఖండ్‌లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రతా బలగాలు కీలక విజయం సాధించాయి. కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కి చెందిన కోబ్రా 209వ బెటాలియన్ నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో మావోయిస్టు అగ్రనేత మిసిర్ బేస్రాను అరెస్ట్ చేసినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. మిసిర్ బేస్రా నక్సల్స్ సంస్థలో కీలక స్థాయిలో ఉన్న నేతగా, సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జార్ఖండ్‌లో మావోయిస్టు కార్యకలాపాల నిర్వహణ, వ్యూహాల రూపకల్పనలో అతడికి ముఖ్యమైన పాత్ర ఉందని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో మిసిర్ బేస్రాతో పాటు మరో ఇద్దరు నక్సల్స్ నేతలు మోచూ, గౌరవ్ హాన్స్‌దాలను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీరి అరెస్టుతో రాష్ట్రంలోని నక్సల్ నెట్‌వర్క్‌కు గట్టి దెబ్బ తగిలిందని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, మిసిర్ బేస్రా కోసం భద్రతా బలగాలు చాలా కాలంగా ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నాయి. అతడి కోసం జార్ఖండ్‌లోని అడవి ప్రాంతాలు, నక్సల్ ప్రభావిత జిల్లాల్లో గతంలో పలు భారీ ఆపరేషన్లు నిర్వహించారు. మిసిర్ బేస్రా అరెస్ట్ మావోయిస్టు సంస్థకు వ్యూహాత్మకంగా పెద్ద నష్టంగా భావిస్తున్నారు. సెంట్రల్ కమిటీ స్థాయిలో ఉన్న నేత అరెస్ట్ కావడంతో సంస్థ నిర్ణయాలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలపై ప్రభావం పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బేస్రాపై పోలీసుల రివార్డులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది.



**1985లోనే వలంటీర్‌గా ..**

బెస్రా గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. హిందీ, సంతాలి, హో భాషల్లో మాట్లాడగలడు విద్యార్థి దశలోనే అప్పటి మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ (ఎంసీసీ) నేత ప్రశాంత్ బోస్ అలియాస్ కిషన్ దాతో బెస్రాకు పరిచయం ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆయన భావజాలానికి ప్రభావితుడై సంస్థ సమావేశాలకు హాజరయ్యేవాడని పేర్కొన్నారు. 1985లో ధన్‌బాద్‌లోని సింద్రీలో జరిగిన సమావేశంలో వలంటీర్‌గా పనిచేసిన బెస్రా 1986లో ఎంసీసీలో ప్రాథమిక సభ్యత్వం పొందినట్లు పోలీసు రికార్డుల్లో ఉంది. 1990లో సంస్థ ప్రచార కార్యక్రమాలు, కోల్‌కతా ప్రాంత కార్యకలాపాల బాధ్యతలు అతడికి అప్పగించినట్లు అధికారులు తెలిపారు. 1992లో ఝార్ఖండ్‌కు తిరిగి వచ్చిన తర్వాత రాంచీ, పరిసర ప్రాంతాల్లో మావోయిస్టు నెట్‌వర్క్ విస్తరణలో బెస్రా కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. 1997లో దక్షిణ ఛోటానాగ్‌పూర్ కమిటీ ఏర్పాటు, 2000లో ఝార్ఖండ్ ప్రాంతీయ కమిటీ ఏర్పాటులో అతడి పాత్ర ఉన్నట్లు పేర్కొన్నారు. 2003లో కేంద్ర కమిటీ సభ్యుడిగా నియమితుడైన బెస్రా 2004లో ఎంసీసీ, పీపుల్స్ వార్ గ్రూప్ విలీనం తర్వాత ఏర్పడిన సీపీఐ (మావోయిస్టు)లో మరింత కీలక స్థానానికి ఎదిగినట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి.మిసిర్ బేస్రా చాలా కాలం పాటు మావోయిస్టు సంస్థ వ్యూహాలు రూపొందించే నాయకుల్లో ఒకరిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ముఖ్యంగా ఝార్ఖండ్‌లోని కోల్హాన్, సారండా అటవీ ప్రాంతాల్లో పనిచేసే మావోయిస్టు దళాలను అతడు పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు. జరైకేలా, చిన్నానాగ్రా, మనోహర్‌పూర్ తదితర ప్రాంతాల్లో అతడి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. మావోయిస్టు సంస్థకు ఆర్థిక వనరులను సమకూర్చడంలో కూడా బెస్రా కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్ల నుంచి లెవీ వసూళ్ల వ్యవహారాల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు పోలీసు ప్రొఫైల్‌లో పేర్కొన్నారు.

**బెస్రాపై 141 క్రిమినల్ కేసులు**

మిసిర్ బెస్రాపై 141 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. వీటిలో హత్యలు, హత్యకు కుట్రలు, పోలీసులపై దాడులు, పేలుడు పదార్థాల చట్టం, ఆయుధ చట్టం, యూఏపీఏ, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, మావోయిస్టు కార్యకలాపాలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని గోయిల్‌కేరా పోలీస్ స్టేషన్‌లోనే అత్యధికంగా 39 కేసులు నమోదయ్యాయి. టోంటో పోలీస్ స్టేషన్‌లో 29, చిన్నానాగ్రా, జరైకేలా స్టేషన్లలో చెరో 16 కేసులు, ముఫస్సిల్ పోలీస్ స్టేషన్‌లో 11 కేసులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్న మిసిర్ బెస్రా, ఝార్ఖండ్ పోలీసులు, కేంద్ర భద్రతా సంస్థలకు అత్యంత కీలకమైన మోస్ట్ వాంటెడ్ నేతల్లో ఒకరిగా ఉన్నాడు. అంతేకాకుండా దేశంలో అత్యధిక రివార్డు కలిగిన అగ్రనేతల్లో ఒకరిగా కూడా ఉన్నాడు. సైనిక వ్యూహాలు, దళాల నిర్వహణ, కొత్త క్యాడర్ల నియామకంలో అతడి పాత్ర ఉందని పోలీసులు చెబుతున్నారు. సారండాకోల్హాన్ అడవుల్లో పోలీసులు, సీఆర్పీఎఫ్, ప్రభుత్వ యంత్రాంగంపై జరిగిన పలు దాడులు, హత్యలు, పేలుళ్ల కేసులతో అతడి పేరు ముడిపడి ఉందని అధికారులు తెలిపారు. తాజాగా అతడి అరెస్ట్‌తో మావోయిస్టు కార్యకలాపాలకు పెద్ద దెబ్బ తగిలినట్లు భద్రతా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభం

**మొదటిపేజీ తరువాయి**

తీసుకెళ్లేలా పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఢిల్లీలోని ఏఐసీసీ జాతీయ కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ భేటీ ముగిసిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి మీడియాతో మాట్లాడారు. సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై విస్తృత చర్చ జరిగిందని, పార్టీప్రభుత్వ సమన్వయంపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రత్యేక ఓటరు నమోదు (ఎసఐఆర్) ప్రక్రియపై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పార్టీ నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎలఏలు) అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నారని, వారి పనితీరును ఏఐసీసీ సైతం సమీక్షించి అభినందించిందని చెప్పారు. మిగిలిన ఓటరు నమోదు ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలని ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారన్నారు. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ కేడర్, సంస్థాగత వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ చేర్చేందుకు సమావేశంలో ఒక ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించినట్లు ఆయన వివరించారు. రాబోయే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి సమన్వయ కమిటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ముందుగా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును వేగవంతం చేయడంతోపాటు ఎమ్మెల్సీ బరిలో నిలిచే ఆశావహుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా చూడాలని నిర్ణయించామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. మంత్రులు తమ జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు(డీసీసీ), ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతంగా చర్చించి ముగ్గురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను అధిష్ఠానానికి సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మొత్తంగా ఓటరు నమోదు, ప్రభుత్వ పథకాల ప్రచారం, ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహాలపై భేటీలో స్పష్టమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుని వాటి అమలుకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు. 'సర్'పై సమీక్షించామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎలఏలను నియమిం చినట్లు చెప్పారు. 50`60 శాతం ఈ పక్రియ పూర్తయిందని, రెండుమ□డు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హత గల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని చెప్పారు. ఈసారి 'సర' పక్రియ దురుద్దేశంతో జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, ఏఐసీసీ సెక్రటరీ వంశీచందర్ రెడ్డి, పలువురు ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వైటీడీఏ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా సీఎస్

**యాదగిరిగుట్ట, జూలై 29, (సిరి న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం(వైటీడీఏ) ఎక్స్ఆఫీషియో సభ్యుడిగా ఆలయ ప్రధానాలయంలోని బంగారు వాకిలి వద్ద ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈఓ) భవానీశంకర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. అంతకుముందు వేద పండితులు సంజయ్ జాజు దంపతులకు స్వాగతం పలికి వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి**

భారీ వృక్షాలు, చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ లైన్లపై పడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని సీఎండీ ఆదేశించారు. విద్యుత్ లైన్లకు అత్యంత సమీపంలో ఉన్న చెట్లు, ప్రమాదకరంగా మారే కొమ్మలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో చెట్లను తొలగించేందుకు ట్రీ ప్రూనింగ్ మిషన్లు, బకెట్ ల్యాడర్లు, కట్టింగ్ పరికరాలు, వాహనాలను సమస్యలు తలెత్తే ప్రాంతాలకు సమీపంలో సిద్ధంగా ఉంచాలని సూచించారు. శిక్షణ పొందిన సిబ్బందితోనే భద్రతా నిబంధనలు పాటిస్తూ ఈ పనులు చేపట్టాలన్నారు.

**సేఫ్టీ కిట్లు, లైఫ్ జాకెట్లతో సిబ్బంది సిద్ధం**

వర్షాల సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ ఎంత ముఖ్యమో, సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమని సీఎండీ పేర్కొన్నారు. అత్యవసర విధుల్లో పాల్గొనే సిబ్బందికి సేఫ్టీ కిట్లు, హెల్మెట్లు, గ్లౌజులు, సేఫ్టీ షూస్, రెయిన్ గేర్ వంటి వ్యక్తిగత రక్షణ పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వరద నీరు నిలిచిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నాలాలు, జలాశయాల సమీపంలో విధులు నిర్వహించే క్షేత్రస్థాయి సిబ్బందికి లైఫ్ జాకెట్లు తప్పనిసరిగా అందించాలని సూచించారు. సరైన రక్షణ పరికరాలు లేకుండా సిబ్బందిని ప్రమాదకర ప్రాంతాల్లో విధులకు పంపరాదని స్పష్టం చేశారు. వర్షాల సమయంలో ప్రజలు కూడా విద్యుత్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎండీ కోరారు. తెగిపడిన లేదా వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని సూచించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థకు సురక్షిత దూరం పాటించాలని తెలిపారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే ప్రజలు స్వయంగా సరిచేసేందుకు ప్రయత్నించకుండా వెంటనే టీజీఎస్పీడీసీఎల్‌కు సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదుల కోసం 1912 కాల్ సెంటర్ లేదా వాట్సాప్ నంబర్ 8712441912 ద్వారా సంప్రదించాలని, పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ tgsouthernpower.orgని సందర్శించాలని సూచించారు.



# విద్యుత్ షాక్ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంపు!

**మొదటిపేజీ తరువాయి**

ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచుతూ టీజీఎస్పీడీసీఎల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెంపు ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి రానుంది. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ సప్లై టారిఫ్ ఉత్తర్వుల్లో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. తదనంతరం టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ల బోర్డు జూలై 2న జరిగిన 196వ సమావేశంలో దీనికి ఆమోదం తెలపగా.. సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ జూలై 28న అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. 2018 తర్వాత సుమారు మూడేళ్ల విరామం తరువాత ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని గణనీయంగా పెంచడం గమనార్హం. విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి చట్టబద్ధ వారసులకు మొత్తం రూ.8 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తారు. అయితే ఈ మొత్తాన్ని పూర్తిగా నగదురూపంలో కాకుండా.. బాధిత కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రూ.7.20 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా, మిగిలిన రూ.80 వేలను నగదు రూపంలో చెల్లించనున్నారు. ఈ ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసే అధికారాన్ని సంబంధిత సూపరింటెండింగ్ ఇంజినీర్లు (ఆపరేషన్)కు అప్పగించారు. ప్రమాద నివేదికలు, విచారణ అనంతరం ఈ పరిహారం నేరుగా బాధితుల కుటుంబాలకు అందనుంది.

**ఎవరికి వర్తిస్తుంది..?:**

ఈ పెరిగిన పరిహారం పూర్తిగా శాఖేతర వ్యక్తులకు (సాధారణ ప్రజలకు) మాత్రమే వర్తిస్తుంది. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేదా ఇతర విద్యుత్ మౌలిక వసతుల లోపాలతో సంభవించే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినవారికి ఇది వర్తిస్తుంది. అయితే విద్యుత్ ప్రమాదాల్లో పశువులు మృతి చెందిన సందర్భాల్లో చెల్లించే పరిహారంలో ఎలాంటి మార్పు చేయలేదని అధికారులు స్పష్టం చేశారు. గేదెలు, ఆవులు, ఎద్దులకు రూ.40 వేలు, గొర్రెలు, మేకలకు రూ.7 వేల చొప్పున పాత విధానమే కొనసాగుతుంది. వర్షాకాలంలో జరిగే ఇటువంటి విషాద ఘటనల్లో కుటుంబ పెద్దలను కోల్పోయి రోడ్డున పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ పరిహార పెంపు కొంత మేర ఊరటనిస్తుందని భావిస్తున్నారు. అయితే పరిహారం పెంపుతో పాటు విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో లైన్ల నిర్వహణను మెరుగుపరిచి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండగ

మొదటిపేజీ తరువాయి

దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం(దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా బుధవారం జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాదాయ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఇకపై స్వాతంత్ర్య దినోత్సవం లేదా గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు, రివార్డులు అందించేలా కార్యాచరణను రూపొందించాలని దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావును ఆదేశించారు. 48మంది ఉద్యోగులు గ్రేడ్3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్1 ఈవోలుగా మంత్రి సురేఖ చేతుల మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితోపాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15మంది అర్చకులకు(వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్3 ఈవోలుగా పదోన్నతులు అందు



కున్నవారితో కలిపి గతంలో గ్రేడ్1, గ్రేడ్2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్ర భారతి వేదికగా వేద పండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతోపాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు 2027, కష్ణా పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హనుమంతరావులపై ప్రశంసల జల్లు కురిపించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, దేవాలయ పాలనా సంస్థ (సిటా) డైరెక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆ□ర్జేసీ రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప్లాsT□స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పులుల సంరక్షణలో అందరూ భాగస్వాములవ్వాలి

- **భూమి సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం**
- **అటవీ శాఖ మంత్రి సురేఖ**

**మేడ్చల్, జూలై 29, (సిరి న్యూస్):**

పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా దూలపల్లిలోని స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రి తిలకించారు. పులుల సంరక్షణకు సంబంధించిన లఘు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరు



పుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో 'ప్రాజెక్ట్ టైగర'ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టారని వివరించారు. ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారత దేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని చెప్పారు. అటవీ సంపదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజాయతీ, సేవాభావంతో పనిచేసి భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, సీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్ టీజీఎసవిఫఎ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్, సీసీఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ సంపద, వన్య ప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన పలువురు అటవీ శాఖ ఉద్యోగులకు ప్రశాంస పత్రంతోపాటు, రివార్డును మంత్రి సురేఖ అందించారు. అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్ర లేఖన పోటీలో గెలిచిన విద్యార్థులకు మంత్రి సురేఖ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

# మన శత్రువు అయినా సరే ఓటు మిస్ కావొద్దు..

- **నమోదు చేయించాల్సిందే**
- **బీజేపీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, జూలై 29 (సిరి న్యూస్):**

మన శత్రువు అయినా సరే.. ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటును తప్పనిసరిగా నమోదు చేయించాల్సిందే అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకూడదని, ఒకవేళ ఓటు పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందవని ఆయన స్పష్టం చేశారు. సంగారెడ్డి పట్టణంలో టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డితో కలిసి కాంగ్రెస్ బీఎల్‌ఏల తో నిర్వహించిన బూత్ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఓట్ల కోసం, రాజకీయ లబ్ధి కోసం కాకుండా ప్రజలను కాపాడటానికే ఎస్ఐఆర్ ప్రక్రియకు తోడ్పడాలని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. గత నెల రోజులుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారని, ఎస్ఐఆర్‌పై నిర్వహించిన 5 సమావేశాలకు ప్రతి ఒక్క బీఎల్ఏ హాజరు కావడం అభినందనీయమని కొనియాడారు. రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, గత నెల రోజులుగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎస్ఐఆర్ ప్రక్రియపై నిరంతరం జూమ్ సమావేశాలు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సంఘం ప్రస్తుతం మోదీ ప్రభుత్వ నేతృత్వంలోనే పనిచేస్తోందని తీవ్రంగా ఆరోపించిన జగ్గారెడ్డి.. బీజేపీ కుట్రలు ఎటు నుంచి ఎటు వస్తాయో తెలియదని, ప్రతి కార్యకర్త అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బోనాల పండుగ ఉందని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని, ఓటు హక్కు కోల్పోతే మళ్లీ రాదని పేర్కొన్నారు. ఎదుటి వ్యక్తి మనకు ఓటు వేస్తారా లేదా అని ఆలోచించకుండా, ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయించే బాధ్యత మనపై ఉంది అని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆగస్ట్ 2న మరో తుది సమావేశం ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్‌తో పాటు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ ప్రెసిడెంట్‌లు, ప్రజా ప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## నిబంధనలకు చుక్కెదురు.. దర్జాగా వాటర్ ప్లాంట్.!

- **అనుమతుల్లేని వాటర్ ప్లాంట్.? కలకలం..**
- **రోడ్డుపైనే ట్యాంకర్.. ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు..!**
- **తహసీల్దార్,మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు మౌనం ఎందుకు.?..**
- **వాటర్ ప్లాంట్ సీజ్ చేయాలని స్థానికుల గళం..!**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 29 (సిరి న్యూస్):**

ఓల్డ్ బోయిన్‌పల్లి సర్కిల్ 3 పరిధిలోని హస్మత్‌పేట్ డివిజన్ అంజయ్య నగర్ కాలనీలో నిర్వహిస్తున్న ఓ ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌పై స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ శాఖ అనుమతులు ఇతర చట్టబద్ధ అనుమతులు లేకుండానే తాగునీటిని ప్లాస్టిక్ క్యాన్లలో నింపి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే ప్రాంగణంలో బోర్‌వెల్ ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం. బోర్‌వెల్ తవ్వకానికి సంబంధిత శాఖల అనుమతులు పొందారా? బాలనగర్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో అవసరమైన అనుమతులు తీసుకున్నారా? మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ట్రేడ్ లైసెన్స్ మంజూరైందా? ఫుడ్ సేఫ్టీ శాఖ లైసెన్స్ తాగునీటి నాణ్యతకు సంబంధించిన ధృవపత్రాలు ఉన్నాయా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇంకా



ఇంటింటికీ తాగునీటి క్యాన్లను సరఫరా చేసే ఆటో ట్యాంకర్‌ను ప్రధాన రోడ్డుపైనే నిలిపి నీరు నింపడం వల్ల తరచూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలనగర్ తహసీల్దార్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, బోర్‌వెల్ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తో పాటు ఇతర చట్టబద్ధ అనుమతులను పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..



## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

**సుప్రీం తీర్పుపై మంత్రి తుమ్మల హర్షం**

తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పుపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పుతో ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయినట్లేనన్నారు. సీతమ్మ ప్రాజెక్టు ద్వారా 36.37 టీఎంసీల నీరు నిల్వ చేసి 6.74 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని, 282.80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునని తెలిపారు. రాష్ట్ర ఇరిగేషన్ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతుల కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు, సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అది నిరసన కాదు.. భావ వ్యక్తీకరణ

**న్యూఢిల్లీ, జూలై 29, (సిరి న్యూస్) :**

పోటీ పరీక్షలలో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడివేడి చర్చ కొనసాగింది. విద్యార్థుల ఆందోళనపై ప్రసంగించిన విపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరఎసఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు.. వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు.. తీవ్ర వేదన తర్వాతే ఢిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు.. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు.. ఆందోళన చేసిన వారితో తాను మాట్లాడగా వారు చెప్పిన మాటలు తనను కదిలించాయి. మ□ర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు తనతో చెప్పార'ని రాహుల్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని యువత బాధపడినట్లు రాహుల్ వ్యాఖ్యానించారు. సభలో రాహుల్ అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. రాహుల్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారిందని, విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతున్నా విద్యావ్యవస్థ క్రూరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. □ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోందని, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆరఎసఎస్. ధర్మేంద్ర ప్రధాన్ సింబల్ మాత్రవేనని, విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థేనని అన్నారు. ఆరఎసఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది.. ఆఖరికు వర్సిటీల్లోనూ ఆరఎసఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నిస్తూ ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన భాషను మార్చుకోవాలని, రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం

**న్యూఢిల్లీ, జూలై 29, (సిరి న్యూస్):**

వాడీవేడి చర్చలు.. విమర్శలు ప్రతి విమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి వోటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా,పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 35 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 510 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు. జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ అవి వీగిపోయాయి. పేపర్ లీక్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది.

## పేపర్ లీక్ లకు పాల్పడే వారికి కఠిన శిక్షలు

**న్యూఢిల్లీ, జూలై 29, (సిరి న్యూస్):**

దేశంలోని లక్షలాది మంది పరీక్షార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు 2026'కు లోక్సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ శుభా కాంక్షలు తెలిపారు. ఈ చట్టం ద్వారా పోటీ పరీక్షల్లో పారదర్శకత పెరుగుతుందని, పేపర్ లీకేజీలు, నకిలీ పరీక్షలు, ఇతర అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆయన పేర్కొన్నారు. నిజాయతీగా శ్రమించే విద్యార్థుల భవిష్యత్తును రక్షించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... 'పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్ర మాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు. పేపర్ లీక్లలు, మోసపూరిత కార్యకలాపాలు, పరీక్షల గోప్యతను భంగం చేసే వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తాం. ఈ చట్టం అమల్లోకి రావడంతో పోటీ పరీక్షలపై విద్యార్థుల్లో విశ్వాసం మరింత పెరుగుతుంది.

## ఆగస్టు 10న పటాన్‌చెరులో ఘనంగా బోనాల పండుగ..

### పట్టణ ప్రముఖుల సమావేశంలో నిర్ణయం



**పటాన్‌చెరు, జూలై 29 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు పట్టణంలో ఈ ఏడాది బోనాల పండుగను ఆగస్టు 10వ తేదీ (సోమవారం) ఘనంగా నిర్వహించాలని పట్టణ ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. బోనాల పండుగ ఏర్పాట్లపై బుధవారం శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పురోహితులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో చండీహోమం

- పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు
- వేదమంత్రాల నడుమ ఆధ్యాత్మిక వేడుకలు



**గుమ్మడిదల, జూలై 29 (సిరి న్యూస్):**

పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బుధవారం చండీహోమ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని హోమగుండంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ చండీహోమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవీ నామస్మరణ, మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి రామ బ్రహ్మచారి, మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ ధర్మకర్తలు భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, అశోక్ గౌడ్, సోమయ్య, అర్చకులు సిబ్బంది భక్తులు

## మహంకాళి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు.

### ఘనంగా నిర్వహణ....7 నుంచి 10 వరకు...

- ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సరాపు పాండురంగా చారి కార్య నిర్వహణాధికారి రవికుమార్...

**రామాయంపేట, జూలై 29 (సిరి న్యూస్)**



మెదక్ జిల్లా రామాయంపేట బస్టాండ్ సమీపంలోని శ్రీ మహంకాళి దేవస్థానంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7 నుంచి 10, 2026 వరకు నాలుగు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సరాపు పాండురంగ చారి, కార్య నిర్వహణాధికారి కె. రవికుమార్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆగస్టు 7న ఆలయ ఆవరణలో అఖండ దీపారాధన, గణపతి పూజ, అభిషేకం, సామూహిక కుంకుమార్చన, మంగళహారతులు, మంత్రపుష్పం, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 8న భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అమ్మవారి శాంతి కళ్యాణోత్సవం, ఒడి బియ్యం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆగస్టు 9న ఉదయం ప్రత్యేక పూజలు, మంగళహారతులు, తీర్థప్రసాద వితరణతో పాటు మధ్యాహ్నం ఎఫ్.టి. గారి ఇంటి నుంచి సజర్ బోనము, ఎఫ్.టీ. ఆధ్వర్యంలో కడప వద్ద పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా ఆగస్టు 10న సాయంత్రం 6:30 గంటలకు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో బోనాలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణ, మహా మంగళహారతితో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల్లో పాల్గొనే భక్తుల కోసం రూ.50 విరాళంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## ఘనంగా గురుపౌర్ణిమ వేడుకలు

- సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి దంపతులు

**రామచంద్రపురం, జూలై 29 (సిరి న్యూస్):**

గురు పౌర్ణిమ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి దంపతులు అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సాయి కాలనీలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఘనంగా నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు పాలాభిషేకం, పుష్పార్చన, మహా హారతిలో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులతో కలిసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భారతి నగర్ డివిజన్ పరిధిలోని మాక్ సొసైటీ, ఓల్డ్ ఎంఐజీ కాలనీల్లో నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకల్లో కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ గురువుల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు. గురువుల బోధనలు సమాజానికి మార్గదర్శకాలని, ప్రతి ఒక్కరూ వాటిని జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ బాల్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జగన్నాథ్ రెడ్డి, మాక్ సొసైటీ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, ఓల్డ్ ఎంఐజీ కాలనీ కమిటీ సభ్యులు అనిత, ప్రసాద్, మాజీ కౌన్సిలర్ నాగమణి, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గీతం ఫార్మసీకి ప్రతిష్టాత్మక 'ఎ' గ్రేడు..

- హైదరాబాద్, విశాఖ ఫార్మసీ స్కూళ్లకు అత్యున్నత గుర్తింపు..
- జాతీయ స్థాయిలో మరో ఘన విజయం

**పటాన్చెరు, జూలై 29 (సిరి న్యూస్):**

ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ), క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) సహకారంతో నాబెట్ నిర్వహించిన 2025–26 జాతీయ ఫార్మసీ కళాశాలల ర్యాంకింగ్, రేటింగ్‌లలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఘన విజయం సాధించింది. గీతం విశాఖపట్నం, హైదరాబాద్ ఫార్మసీ స్కూళ్లు రెండూ అత్యున్నతమైన 'ఎ' గ్రేడును దక్కించుకున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ఎస్. కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా బి.ఫార్మసీ కోర్సులు అందిస్తున్న 398 ఫార్మసీ కళాశాలలను ఈ మూల్యాంకనంలో పరిశీలించగా, వాటిలో కేవలం 64 సంస్థలు మాత్రమే ప్రతిష్టాత్మక 'ఎ' గ్రేడును సాధించాయి. ఈ జాతీయ ర్యాంకింగ్‌లో గీతం విశాఖపట్నం 43వ ర్యాంకు, గీతం హైదరాబాద్ 54వ ర్యాంకు సాధించి దేశంలోని అగ్రశ్రేణి ఫార్మసీ విద్యాసంస్థల్లో స్థానం దక్కించుకున్నాయి. ఫార్మాస్యూటికల్ విద్య, పరిశోధన, నాణ్యమైన బోధన, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో గీతం పాటిస్తున్న ఉన్నత ప్రమాణాలకు ఈ గుర్తింపు నిదర్శనమని ప్రొఫెసర్ జి.ఎస్. కుమార్ పేర్కొన్నారు. ఈ ఘన విజయానికి కృషి చేసిన రెండు ఫార్మసీ స్కూళ్ల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, సిబ్బందిని గీతం యాజమాన్యం అభినందించింది.

GITAM
DEEMED TO BE UNIVERSITY

## గురువులే జీవితాలకు జ్ఞానదీపాలు..

- గురు పౌర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్
- సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. అన్నప్రసాద వితరణ ప్రారంభం

**పటాన్‌చెరు, జూలై 29 (సిరి న్యూస్):**

ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి జ్ఞాన జ్యోతిని వెలిగించే వారే గురువులని, గురువు లేని విద్య గుడ్డి విద్యతో సమానమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురు పౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం, బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయి కాలనీలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం, ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్ధనూరులోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానంలో నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు విశిష్ట స్థానం ఉందని, శిష్యులను ఉత్తమ వ్యక్తిత్వంతో తీర్చిదిద్దే మహోన్నతులు గురువులేనని పేర్కొన్నారు. గురు పౌర్ణిమ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ గురువులను స్మరించి వారి ఆశీస్సులు పొందాలని సూచించారు. అనంతరం కర్ధనూరులో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయిబాబా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ బాలమణి బాలరాజ్, ఐలేష్, వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి..

- బూత్ స్థాయి నాయకులతో ఎమ్మెల్యే జీఎంఆర్, ఆదర్శ్ రెడ్డి సమీక్ష

**రామచంద్రాపురం, జూలై 29 (సిరి న్యూస్):**



ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను మరింత వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఓటరితో ఎన్యూమరేషన్ ఫారాలు నింపించి నమోదు శాతాన్ని పెంచాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) పిలుపునిచ్చారు.బుధవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో మాజీ కార్పొరేటర్ తొంట ఆంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్‌ల బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ స్థాయి నాయకుల సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్‌ల వారీగా ఎస్ఐఆర్ నమోదు శాతాన్ని సమీక్షించి, నమోదు శాతం పెంచాల్సిన బూత్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఓటరు జాబితాలోని డూప్లికేట్ నమోదులను గుర్తించి తొలగించే ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 3వ తేదీ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు చివరి తేదీ కావడంతో, ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకొని ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఓటరితో ఎన్యూమరేషన్ ఫారాలు నింపించి నమోదు పూర్తి చేయించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగలకుండా ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో , పృథ్వీరాజ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవ యజ్ఞంలో కొత్త అధ్యాయం

- లయన్స్ క్లబ్' ఆదర్శ్ సారథీగా కరుణ సాగర్ రెడ్డి
- కరుణ కురిపించే సేవకు ఆదర్శ నేతృత్వం
- ఆశయ సాధనకు కొత్త ఊపిరి
- లక్ష్యం సమాజ హితం మార్గం సేవ పంతం

**జిన్నారం జులై 29 సిరి న్యూస్**




సంగారెడ్డి జిల్లా జోగిపేటలో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. నూతన అధ్యక్షుడి ఎన్నిక జిన్నారం పురపాలకు చెందిన పట్లోళ్ల కరుణాసాగర్ రెడ్డి లైన్స్ క్లబ్ నూతన ఆదర్శ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాధ్యతలు స్వీకరణ జోగిపేట ప్రవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కరుణా సాగర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులకు ప్రతినిధులకు మరియు పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలోని నిరుపేదలకు, బాధితులకు, అండగా నిలవడమే లయన్స్ క్లబ్ ప్రధాన ధ్యేయమని, రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని ఆయన ప్రకటించారు. ప్రత్యేక ప్రాధాన్యతలు ఉచిత వైద్య, కంటి పరీక్షల శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్యసాయం, మరియు పర్యావరణ పరిరక్షణ హరితహారం వంటి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన వెల్లడించారు. కలసికట్టుగా ముందడుగు క్లబ్ సభ్యులందరి భాగస్వామ్యం సలహాలు మరియు సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదర్శను జిల్లాలోనే ఒక ఆదర్శవం మైన క్లబ్బుగా తీర్చి దిద్దుతాననీ ఆయన స్పష్టం చేశారు. సామాజిక బాధ్యత బాధ్యతగల పౌరులుగా సమాజ శ్రేయసే లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం , ప్రధాన కార్యదర్శి చెట్టి శివరాజ్, కోశాధికారి ఆది రామకృష్ణ, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జింకల శివరాజ్, జాయింట్ సెక్రెటరీ అభిలాష్ గౌడ్, డైరెక్టర్ కొరివి ఆంజనేయులు, బత్తుల మహేష్, వడ్ల ఆనంద్,కొండి శ్రీనివాస్, ఋషి గారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అతి పెద్ద ధాన్యాం నిల్వ గోదాం నిర్మాణానికి భూమిని కేటాయించండి...

- కలెక్టర్ కు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి....

**రామాయంపేట, జూలై 29 (సిరి న్యూస్)**



నిజాంపేట మండలం కల్వకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్య నిల్వ పథకం కింద నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NCDC) సహకారంతో రెండు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఆధునిక గోదాం నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ మెదక్ జిల్లా కలెక్టర్‌కు సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ ప్రతిష్ఠాత్మక పథకం ద్వారా రైతులకు శాశ్వత నిల్వ సౌకర్యం కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేయడంతో పాటు మార్కెట్ ధరలు అనుకూలంగా ఉన్న సమయంలో విక్రయించే అవకాశం కలుగుతుందని వివరించారు. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. సంఘానికి చెందిన సర్వే నంబర్లు 932/ఎ, 932/బి, 933 పరిధిలో రెండు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మించేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేసి, సంబంధిత శాఖల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ గోదాం నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు పంటల నిల్వ, నాణ్యత పరిరక్షణ, వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సంఘం ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనకు జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సేంద్రియ రైతు రంగ రాజ కిషన్ ను సన్మానించిన కలెక్టర్ ప్రతిమసింగ్

- గత కొన్నేళ్లుగా సేంద్రియ విధానంలో పంట...
- యూరియా వాడకుండా పంట అధిక దిగుబడి.
- ఏడాదిలో ఒకే పంట పండిస్తున్న వైనం.
- అన్నదాతలకు ఆదర్శంగా నిలుస్తున్న సేంద్రియ రైతు.

**రామాయంపేట, జూలై 29 (సిరి న్యూస్)**



యూరియా వాడకుండా కేవలం సేంద్రియ పద్ధతుల ద్వారా వరి పంటను పండిస్తూ, అధిక దిగుబడిని సాధిస్తూ, ప్రస్తుత సమాజంలో రైతులకు ఆదర్శంగా నిలిచిన సేంద్రియ రైతును కలెక్టర్ గుర్తించారు. వివరాలకు వెళ్తే.. రైతు నేస్తం కార్యక్రమం 100 వ ఎపిసోడ్ సందర్భంగా రామాయంపేట పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం నాడు జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం అనంతరం కలెక్టర్ పలువురు రైతులను సన్మానించారు . ఇందులో భాగంగా నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన సేంద్రీయ రైతు రంగ రాజకిషన్ నాలుగేళ్లుగా సేంద్రీయ విధానం లో సాగు చేస్తున్నారు. ఈ విషయాన్ని రామాయంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి, ఇతర అధికారులు కలెక్టర్ ప్రతామాసింగ్ళ్ళ ష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి సేంద్రియ విధానములో పంటను సాగు చేస్తూ, పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న రంగ రాజ కిషన్ ను వేదికపైకి పిలిచి ఘనంగా సన్మానించారు. అయితే ప్రస్తుతం రాజకిషన్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు పర్సనల్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. కలెక్టర్ ప్రతిమసింగ్ రాజ కిషన్ ను సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. వారిలో టీయూడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి. శ్రీనివాస శర్మ, జిల్లా కోశాధికారి వుడెం దేవరాజు, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి పటేరీ రాము, కల్వకుంట గ్రామానికి చెందిన చింతల స్వామి ఉన్నారు.

# మంజీరా జలాలు కలుషితం?






- పరిశ్రమల కాలుష్య జలాలు మంజీరలోకి
- కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు
- కలుషిత జలాల షాంపిల్‌లు ల్యాబ్‌కు....
- చర్యలు తీసుకోవాలంటు శివ్వంపేట గ్రామస్తుల డిమాండ్

**జోగిపేట,జూలై 29,(సిరి న్యూస్):**

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం పరిధిలోని శివంపేట సమీపంలోని చార్మినార్ బ్రూవరీస్ పరిశ్రమ ద్వారా కాలుష్య జలాలు మంజీరా నదిలోకి వెళ్లడం వల్ల జలాలు కలుషితమై ప్రాణాంతంగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమ నుంచి వ్యర్థ జలాలను పైపుల ద్వారా మంజీరా నదిలోకి వదులుతున్నారని శివ్వంపేట గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఏళ్ల తరబడి కలుషిత జలాలతో పశువులు అనారోగ్యానికి గురై క్షీణించి మృత్యువాత పడ్డాయి. అంతే కాకుండా చేపలు కూడా శివారు ప్రాంతాల్లో చనిపోయిన సందర్భాలున్నాయి. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోగా యాజమాన్యానికి వంతపాడుతున్నారన్న ఆరోపణలున్నాయి.

### కాలుష్య నియంత్రణ మండలి అధికారుల చర్యలేవీ?

కాలుష్య బాధితులు సంబంధిత కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఆ«ధారాలతో సహ ఫిర్యాదులు చేసి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశ్రమను పరిశీలించి, నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించినట్లు తెలుస్తుంది. సేకరించిన నీటి నమూనాలను ప్రయోగశాలకు పంపినా వచ్చే నివేదిక కోసం అధికారులు ఎదురు చూస్తున్నట్లు చెబుతున్నారు. ఏళ్ల తరబడి సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా చర్యలు మాత్రం శూన్యమేనని చెప్పొచ్చు.

### గ్రామస్తులు, కార్మికుల మధ్య భిన్నాభిప్రాయాలు

పరిశ్రమ ద్వారా మంజీర నీరు కలుషితం అవుతుందని, పశువులు, చేపలు మరణిస్తున్నాయని, మనుషులు అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదులు చేస్తుంటే పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు మాత్రం భిన్నాభిప్రాయాలను వ్యకం చేస్తున్నారు. పరిశ్రమలో అత్యాధునిక ఈటీపీ (వ్యర్థ జల శుద్ధి కేంద్రం) ఏర్పాటు చేసి, శుద్ధి చేసిన నీటినే నిబంధనల మేరకు నిర్వహిస్తున్నామని వాదిస్తున్నారు. వర్షాల కారణంగా బయటకు వెళ్లింది కేవలం వర్షపు నీరేనని, పరిశ్రమ వ్యర్థ జలాలను మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారనే ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేస్తున్నారు. కాలుష్య ఆరోపణల ప్రభావంతో పరిశ్రమ ఉత్పత్తి తగ్గిందని, తమ ఉపాధి ప్రమాదంలో పడుతోందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### మంజీర జలాలు కలుషితం చేస్తే ఊరుకోం

మంజీర జలాలను కలుషితం చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి ప్రయోగశాల నివేదికను త్వరగా విడుదల చేసి, అందులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మంజీర జలాలు కలుషితం అవుతున్నాయా? లేదా అనే విషయం కాలుష్య నియంత్రణ మండలి ప్రయోగశాల ఇచ్చే నివేదిక వెలువడిన తర్వాతే తెలుస్తుంది.

# మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి రెండేళ్ల కఠిన శిక్ష

- ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా చేపట్టాలి బిజెపి జిల్లా అధ్యక్షుడు

**వెల్దుర్తి,జులై 29,(సిరి న్యూస్ ):**



వెల్దుర్తి మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ కుక్కునూరు గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా సవరణ ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా బాధ్యతాయుతంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశం, నాయకులు శివ ఉప సర్పంచ్ నవీన్, మండల నాయకుడు విశ్వేశ్వర్, బూత్ అధ్యక్షులు నాగభూషణం, మహేష్ గౌడ్,బీజేవైఎం నాయకుడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన సర్పంచ్ శ్రీహరి..




గ్రామ పంచాయతి కార్యాలయము - గుండ్లమాచునూర్
మండలం హత్నూర, జిల్లా సంగారెడ్డి, తెలంగాణ
PLEASE EXAMINE & TAKE NECESSARY ACTION
Dr. G. VIVEK

**సంగారెడ్డి, జూలై 29,(సిరి న్యూస్)**

రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని గుండ్ల మాచునూర్ గ్రామ సర్పంచ్ శ్రీహరి బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు, పెండింగ్ అభివృద్ధి పనులకు సహకరించాలని , మినీ స్టేడియం కొరకు కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ శ్రీహరి తెలిపారు.

# గురు పౌర్ణమి పూజల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, జూలై 29 (సిరి న్యూస్):**

పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో వెలసిన గురు దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గురు పౌర్ణమి పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించాలని, భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ లాడే మల్లేశం, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి లాడే బాలు, సీనియర్ నాయకులు వేణుగోపాల స్వామి, పట్టణ కూర్మ సంఘం అధ్యక్షులు మల్లేశం, లాడే వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొంపల్లి డివిజన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య గారికి కలిసిన బిజెపి నాయకులు .

## నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చిన కొంపల్లి బిజెపి నాయకులు.



**కొంపల్లి.జులై.29(సిరి న్యూస్).**

కొంపల్లి డివిజన్ లో ఎస్ఐఆర్ యొక్క క్షేత్రస్థాయిలో పనితీరు ఎస్ఐఆర్ ఫిర్యాదు పత్రాల సమీకరణల గురించి అదేవిధంగా వానాకాలం రావడం వలన అనేక కాలనీ వాటర్ సమస్య గురించి అనేక అంశాల పై బుధవారం నాడు కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య తో చర్చించడం జరిగింద.కొంపల్లి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి. కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లారెడ్డి.ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. కొంపల్లిలో పోలింగ్ స్టేషన్ లో సర్కిల్లో తక్కువ ఉండడం వల్ల ఓటర్స్ లు ఓటు వినియోగించుకోవడం వలన గత ఎమ్మెల్యే.ఎంపీ ఎలక్షన్ లో ఓటింగ్ శాతం తగ్గడం జరిగిందని.మరియు రాబోయే కార్పొరేటర్ ఎలక్షన్స్ దృష్టిలో పెట్టుకొని నూతన పోలింగ్ స్టేషన్స్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని లావణ్యతో చర్చించడం జరిగింది. స్పందించా ఆమె పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు.జిల్లా కౌన్సిల్ సభ్యుడు జనార్ధన్ రెడ్డి.కొంపల్లి డివిజన్ అధ్యక్షులు సతీష్ సాగర్. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సీనియర్ నాయకులు కొంపల్లి భూక్య శంకర్ నాయక్.కొంపల్లి డివిజన్ నాయకులు మహేందర్ సాగర్.శ్రీకాంత్ గౌడ్.సతీష్.ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అనంతరం శ్రీ సంత్ గురు రవిదాస్ జయంతి సందర్భంగా కొంపల్లి కమ్యూనిటీ హాల్లో వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవం నిర్వహించడం జరిగింది.

## సి.జి.ఎన్.కల్చరల్ ఆధ్వర్యంలో బోనాల జాతర

- ఏ.ఎం.ఆర్.గార్డెన్లో తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు
- మామిండ్ల సందీప్ ఆధ్వర్యంలో కార్యక్రమ ఏర్పాట్లు.



**కొంపల్లి.జులై.29(సిరి న్యూస్).**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లి పట్టణంలోని ఏ.ఎం.ఆర్ గార్డెన్ లో ఆషాడమాస బోనాల జాతర 2026 సీ.జీ.ఎన్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను సంస్థ డైరెక్టర్ సందీప్ మామిండ్ల ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాన్నికొంపల్లిలోని ఏ.ఎం.ఆర్ గార్డెన్ లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ నూతన అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి మాజీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ నేతృత్వంలో టి.పి.సి.సి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని కార్యక్రమాలను తిలకించి అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ సీనియర్ కళాకారుడు మామిండ్ల సందీప్ ఆధ్వర్యంలో ఎస్.ఎం న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో కళాకారులను వారి ఐక్యతను కాపాడుకొని తెలంగాణ పండుగలను సాంస్కృతిక కార్యక్రమాలని కాపాడే విధంగా ఈ కార్యక్రమం ఉందని ఆనందం వ్యక్తం చేసారు.అక్కడి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు అంజన్న, నేర్నాల కిషోర్ ,భాస్కర స్వర రాగ సంస్థ అధ్యక్షులు భాస్కర రావు,శ్రీమాతా సద్గురు మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షురాలు అపర్ణ న్యాయ నిర్ణేతలుగా విచ్చేశారు.వారికీ మొదటి బహుమానంగా సూరారం పూజ డాన్స్ అకాడమీ మరియు బెస్ట్ సింగర్ అవార్డ్ గ ధనలక్ష్మి మూడవ బహుమతిగా పలువురిని ఎన్నుకున్నారు పోటాపోటీగా సాగినా ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది కళాకారులు పాల్గొని వారి వారి ప్రదర్శనాలని చూపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి. పట్టణ అధ్యక్షులు పెద్ద బుద్దుల సతీష్ సాగర్ మాజీ పట్టణ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,స్థానిక బిజెపి నాయకులు వెచ్చేసి అసోసియేషన్ సభ్యులచే శాలువా మరియు జ్ఞాపికాలతో సత్కరించారు.ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విచ్చేసి ఆషాడ బోనాల జాతర 20 26 కార్యక్రమంలో ఒగ్గు డప్పు కళాకారులు మరియు చిన్నారులచే కూచిపూడి భరతనాట్యం,మహిళలచే అమ్మ వారి వేషం, పోతురాజుల నృత్యాలు బోనాల ప్రదర్శన, అంతకంటే ఎక్కువగా నందమూరి తారక రామారావు వేషధారణలో సికింద్రాబాద్ వాసి ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి దిక్సూచిగా కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను భుజాలపై మోసి విజయవంతం కావడానికి కృషిచేసిన సి.జి.ఎన్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షురాలు సభావాత్ నందిని మరియు కమిటీ సభ్యులు కార్తీక్ గౌడ్.హేమంత్.మహేష్. సునీత. ఝాన్సీ.రోహిత్. చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రోగ్రాంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శాలువా జ్ఞాపికాలను సి.జి.ఎన్.కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ప్రధానం చేసారు.అనంతరం కళాకారులకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

## నేడు సీనియర్ సిటిజన్స్ సర్వసభ్య సమావేశం..

**మెదక్ జూలై,29(సిరి న్యూస్)**

తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ మెదక్ పట్టణ సర్వసభ్య మండలి సమావేశం ఈ నెల 31న శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్లో నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడు శివ్వా కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం జరగనుంది. సమావేశం అనంతరం మెదక్ పట్టణ కార్యనిర్వాహక కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా టాస్కా జిల్లా బాధ్యులు సార శ్యాంసుందర్, పరిశీలకులుగా త్యార్ల సత్యనారాయణ వ్యవహరించనున్నారు. సంఘం జీవిత సభ్యత్వం కలిగిన సీనియర్ సిటిజన్లు తప్పనిసరిగా సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## శ్రీగురుపీఠంలో గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు

### శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్



**శివ్వంపేట జులై, 28( సిరి న్యూస్ )**

ఆధ్యాత్మికతకు మారుపేరుగా వెలుగొందబోతున్న మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీగురుపీఠంలో గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు చేతులమీదుగా గురుపూజ, శ్రీదత్తాత్రేయస్వామికి, శ్రీసమర్ధ సద్గురు షిరిడి శ్రీసాయినాథ స్వామికి విశేష అభిషేకములు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ గురువును అన్నివిధాలా పూజించాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే దేశంలోనే మొట్టమొదటిసారిగా గూడూరు గ్రామంలో ఐదు మంది స్వాములకు ఒకే చోట దత్తపంచాయతనం నిర్మించడం కోసమే శ్రీగురుపీఠం నిర్మాణం చేపట్టడం జరిగినదని ఆయన అన్నారు.గురుపౌర్ణమి వేడుకలలో నర్సాపూర్ ఏమ్మెల్యే సునీతారెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసినీ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,గూడూరు సర్పంచ్ బ్యాగరి నర్సయ్య, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, శ్రీగురుపీఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యంకుమార్ గౌడ్,రాజ్యం బిక్షపతి యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్, రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు మైసయ్య యాదవ్,గంగాల రమేష్,కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

- గుమ్మడిదల మండలంలో పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్
- ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వరి, చెరకు సాగు తగ్గించాలని సూచన



**గుమ్మడిదల, జులై 29 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మండలంలోని వివిధ గ్రామాల్లో సాగులో ఉన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల ఎదుగుదల, వాతావరణ పరిస్థితులు, ఎరువుల లభ్యత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉండే అరుతడి పంటల సాగుపై రైతులు ఎక్కువగా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా కంది, మొక్కజొన్న, జొన్న, కూరగాయలు, సోయాబీన్, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాల సాగు రైతులకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఎల్నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశాలు ఉండటంతో పాటు భూగర్భ జలాల మట్టం మరింత పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల అధిక నీటి అవసరం ఉండే వరి, చెరకు వంటి పంటల సాగును సాధ్యమైనంత వరకు తగ్గించి, నీటి వినియోగాన్ని ఆదా చేసే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ వానాకాలంలో గుమ్మడిదల మండలంలో కంది, మొక్కజొన్న, కూరగాయల సాగు విస్తీర్ణం పెరగడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులతో పాటు ఆర్థిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో సుమారు 700 ఎకరాల్లో కంది, 1,200 ఎకరాల్లో మొక్కజొన్న, 300 ఎకరాల్లో కూరగాయలు, 1,500 ఎకరాల్లో వరి సాగులో ఉన్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు తగినంత నిల్వలో ఉన్నాయని, ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. పంటల పరిశీలన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) ఎం. సుమిత, కె. వందన, మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ప్రజల్లో అవగాహన కల్పించిన పాపన్నపేట ఎస్సై సార శ్రీనివాస్

**మెదక్, జూలై 29 సిరి న్యూస్ మెదక్ పాపన్నపేట్**



రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పాపన్నపేట ఎస్సై ప్రజలకు సూచించారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ నేరగాళ్లు కూడా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, అపరిచితుల మాటలు నమ్మి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్లు, ఆధార్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదని ఆయన హెచ్చరించారు. పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం నాడు నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో పెట్టుబడులపై అధిక లాభాలు వస్తాయని ఆన్లైన్ లోన్లు కస్టమర్ కేర్ పేర్లు క్యూఆర్ కోడ్లు స్కాన్ చేయమని లింకులు పంపించి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే మోసాలు అధికమవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అపరిచిత లింకులు ఓపెన్ చేయడం తెలియని యాప్లు డౌన్లోడ్ చేసుకోవడం వల్ల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని, అలాగే అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా డబ్బు తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని ఎస్సై తెలిపారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ మెసేజ్లు వాట్సాప్ వీడియో కాల్స్ సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా వచ్చే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అభ్యర్ధనలను పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు. విద్యార్థులు, యువత మహిళలు, రైతులు వ్యాపారులు ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇంటర్నెట్ వినియోగంలో చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ఆర్థిక నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సైబర్ భద్రతకు సంబంధించిన పలు సూచనలు అందిస్తూ ఎలాంటి అనుమానాస్పద ఘటన జరిగినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని కోరారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

- బీఎల్ వోలు నమోదు చేసిన వివరాలను ర్యాండమ్ గా పరిశీలించాలి
- లోపాలుంటే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



**సంగారెడ్డి, జూలై 29 (సిరి న్యూస్):**

ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ పురోగతి, ఓటర్ల డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. బీఎల్వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్గా క్రాస్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. పరిశీలనలో ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని, ఆ తర్వాత కూడా తప్పిదాలు బయటపడితే సంబంధిత బీఎల్వోలు, సూపర్వైజర్లపై బాధ్యత నిర్ధారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని తెలిపారు.సంగారెడ్డి జిల్లాలో డిజిటలైజేషన్ పురోగతి:ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమ ప్రగతిని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు సగటున 76.90 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. నియోజకవరాల వారీగా పరిశీలిస్తే..నారాయణఖేడ్: 87.66 శాతంఆందోల్: 86.23 శాతంజహీరాబాద్: 80.36 శాతంసంగారెడ్డి: 77.47 శాతం పటాన్చెరు: 62.78 శాతం మేర డిజిటలైజేషన్ పూర్తయినట్లు కలెక్టర్ వెల్లడించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తిచేసేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## మెదక్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో నర్సింహ్మా చారి ఘన విజయం

- హోరా హోరిగా మెదక్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు.
- 12ఓట్ల మెజారిటీతో అధ్యక్షులుగా ఘనవిజయం.
- ప్రధాన కార్యదర్శిగా 8ఓట్ల మెజారిటీతో సంగమేశ్వర్ విజయం.





**మెదక్ జూలై,29(సిరి న్యూస్)**

మెదక్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు హోరా హోరిగా జరిగాయి..మొత్తం 98 మంది సభ్యులు ఉండగా 96మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.రెండు ప్యానల్ ల అభ్యర్థులు పోటీ చేయగా అధ్యక్ష పదవికి శివన్నగారి నర్సింహా చారీ, గుట్టమీది ప్రకాష్ లు బరిలో ఉండగా,ప్రధాన కార్యదర్శి పదవికి బచ్చు సంగమేశ్వర్, చెవిటి అశోక్ లు బరిలో నిలిచారు.రసవత్తరంగా జరిగిన ఈ ఎన్నికల్లో జర్నలిస్ట్ లు క్యూలైన్లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.పోలైన 96ఓట్లలో నర్సింహా చారికి 54 ఓట్లు రాగ ప్రకాష్ కు 42 ఓట్లు పోలయ్యాయి.సమీప ప్రత్యర్థి ప్రకాష్ పై 12 ఓట్ల మెజారిటీ తో అధ్యక్షులు గా నర్సింహా చారి ఘనవిజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా సంగమేశ్వర్ కు 52 రాగా సమీప ప్రత్యర్థి అశోక్ కు 44 ఓట్లు వచ్చాయి. దింతో సంగమేశ్వర్ 8 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు.అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషిచేస్తామని, ప్రతీ జర్నలిస్ట్ సమస్య మా సమస్యగా భావించి అందరికీ అందుబాటులో ఉంటామన్నారు.సీనియర్ విలేకరులు బాలేశ్వర్ రావు, దేవయ్య,చంద్ర శేఖర్ రావు,శంకర్ దయాల్ చారి, జైపాల్ రెడ్డి, గోపాల్ గౌడ్,రాజశేఖర్,కామటి కిషన్,రామకృష్ణ గౌడ్, సాయిలు,తదితరులు తమ ఓటు హక్కు ను వినియోగించు కున్నారు.

# నవంబర్ లో అసలు విషయం బయటపెడతా..

- నాకు ప్రత్యేకమైన పొలిటికల్ డిజైన్ ఉంది
- వచ్చే మూడు నెలల్లో దానిపై పూర్తి స్పష్టత వస్తుంది
- రాహుల్ గాంధీకిచ్చిన మాటే కట్టడి చేసింది
- మనసులో ఒకటి పెట్టుకుని మాట్లాడే వ్యక్తిని కాను
- మూడున్నరేళ్లుగా ప్రభుత్వ, పార్టీ వ్యవహారాలపై నోరు మెదపకపోవడానికి అసలు కారణం ఇదే
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**సంగారెడ్డి, జూలై 29 (సిరి న్యూస్):**



తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో ఎప్పుడూ తన ప్రత్యేక శైలితో చర్చనీయాంశంగా ఉండే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో జూలై నెలలో తాను ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తానని చెప్పిన ఆయన.. తాజాగా మీడియాతో మాట్లాడుతూ ఆ విషయాన్ని నవంబర్‌కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజకీయంగా తనకు ఒక ప్రత్యేకమైన పొలిటికల్ డిజైన్ ఉందని, వచ్చే మూడు నెలల్లో దానిపై పూర్తి స్పష్టత వస్తుందని, ఆ తర్వాతే అసలు విషయం బయటపెడతానని స్పష్టం చేశారు. గత మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ, పార్టీ మరియు ప్రభుత్వ వ్యవహారాలపై తాను బహిరంగంగా ఎక్కడా మాట్లాడకపోవడానికి రాహుల్ గాంధీకి ఇచ్చిన మాటే కారణమని జగ్గారెడ్డి వెల్లడించారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఢిల్లీకి పిలిచిన 40 మంది ముఖ్య నేతల్లో తాను కూడా ఉన్నానని గుర్తుచేసుకున్నారు. ఆ సమావేశంలో రాహుల్ గాంధీతో తాను వ్యక్తిగతంగా 15 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. 'సంగారెడ్డి రాం నగర్ రాం మందిర్ నుంచి విద్యార్థి నేతగా నా ప్రయాణం మొదలై, ఢిల్లీలో మీ నివాసానికి వచ్చి కూర్చునే స్థాయికి ఎదిగానని రాహుల్ గాంధీతో చెప్పాను. పదవులు ఉన్నా లేకున్నా గాంధీ కుటుంబాన్ని దేశ ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకుంటారని ఆయనతో అన్నాను. ఆ సమయంలో రాహుల్ గాంధీ నన్ను పక్కకు పిలిచి.. మీకు ఎవరిపై అయినా కోపం ఉంటే మీడియా ముందు మాట్లాడకండి.. నేరుగా ఢిల్లీకి వచ్చి నాతో మాట్లాడండి' అని సూచించారు. ఆనాడు రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట ప్రకారమే ఈ మూడున్నరేళ్లుగా పార్టీ అంతర్గత విషయాలపై నేను బయట మాట్లాడలేదు' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఈ మధ్య కాలంలో పీఏసీ మీటింగ్‌లో అంతర్గతంగా చర్చించే విషయాలు కూడా బయటికి వస్తున్నాయని, అందుకే తాను ఆ సమావేశాలకు వెళ్లడం మానేశానని జగ్గారెడ్డి తెలిపారు. ఒకవేళ తాను ఆ మీటింగ్‌కు వెళ్లి ఉంటే పార్టీలో జరుగుతున్న పరిణామాలను నేరుగా ఏఐసీసీ ఇంచార్జి, సీఎం దృష్టికి తీసుకెళ్లేవాడినని, అయితే తాను మాట్లాడిన అంశాలు మళ్లీ బయటికి పొక్కేవని భావించే దూరంగా ఉన్నట్లు చెప్పారు. మనసులో ఒకటి పెట్టుకుని బయట మరొకటి మాట్లాడే వ్యక్తిత్వం తనది కాదని జగ్గారెడ్డి తేల్చిచెప్పారు. తనకు కుటుంబం కంటే పబ్లిక్, పాలిటిక్స్ ఎప్పుడూ ముఖ్యమని, నిత్యం 24 గంటలూ ప్రజలు, రాజకీయాల గురించే ఆలోచిస్తానని అన్నారు. రాజకీయంగా తనకు ఒక స్పష్టమైన ప్రణాళిక ఉందని, రానున్న మూడు నెలల్లో పరిస్థితులను బట్టి నవంబర్‌లో తన మనసులోని అసలు విషయాన్ని బయటపెడతానని ఆయన పేర్కొనడంతో రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

# కాసాల రైతు వేదికలో న్యాయ అవగాహన ...

### రైతులు నాణ్యతమైన విత్తనాలు వినియోగించాలి..

**హత్నూర, జూలై 28,(సిరి న్యూస్)**







జాతీయ న్యాయ సేవధికార సంస్థ , రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం జిల్లా అధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య హత్నూర మండలం కాసాల రైతు వేదికలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య రైతులు, మహిళలు, గ్రామస్థులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె నాల్సా జాగృతి పథకం గురించి వివరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ న్యాయ హక్కులను తెలుసుకొని అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు, మధ్యవర్తిత్వ సేవలు ఇతర న్యాయ సేవలను పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు ఇతర అర్హులైన వర్గాలు తమకు చట్టపరంగా కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రైతు వేదికలలో నిర్వహిస్తున్న విత్తన మేళా ప్రాముఖ్యతను వివరించి, ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించడం, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించడం, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. వివాదాలు తలెత్తినప్పుడు కోర్టులను ఆశ్రయించడంతో పాటు, సాధ్యమైనంత వరకు మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రజలు న్యాయ సేవల కోసం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ ఆలయాన్ని దర్శించుకున్న రాజిరెడ్డి..

**హత్నూర, జూలై 28,(సిరి న్యూస్):**



గురుపౌర్ణమి సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హత్నూర మండలం మధుర గ్రామంలోని దత్తాత్రేయ ఆలయాన్ని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు తీసుకుని రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం. ఏ. హకీమ్, మండల పార్టీ అధ్యక్షులు కర్రే కృష్ణ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తరుణ్, వివిధ గ్రామాల సర్పంచులు గంగారెడ్డి, శ్రీహరి కొట్టంల వెంకటేష్, మణిదీప్, శివ, వీరేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖదీర్ ఆసిఫ్ నరసింహారెడ్డి ,బైసాని వెంకటేశం ,రంజిత్ రెడ్డి , కొన్యాల వెంకటేశం, బుచ్చిరెడ్డి ,కృష్ణారెడ్డి, అంబటి భాస్కర్, సురేందర్ రెడ్డి ,తలారి ప్రసాద్, ఖదీర్ ఆసిఫ్ ,రాజేందర్ , శ్రీకాంత్ మరియుశ్రీకాంత్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట పట్టణం, మండలంలో కొత్త పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలి

### భారతీయ జనతా పార్టీ డిమాండ్

**రామాయంపేట, జూలై 29 (సిరి న్యూస్)**



రామాయంపేట పట్టణం మరియు మండలంలో ఇటీవల నిర్వహించిన ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియలో గుర్తించిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని, రామాయంపేట మున్సిపాలిటీలోని బూత్ నంబర్లు 76, 77 అలాగే రామాయంపేట మండలంలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామం బూత్ నంబర్ 115ను వెంటనే రేషనలైజేషన్ చేసి కొత్త పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. రామాయంపేట మున్సిపాలిటీలోని బూత్ నంబర్లు 76, 77లో సుమారు 1,300 మంది ఓటర్లు ఉండటంతో పోలింగ్ సమయంలో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పోలింగ్ కేంద్రంలో తగిన వసతి లేకపోవడం, ఓటింగ్ ప్రక్రియ పూర్తవడానికి ఎక్కువ సమయం పట్టడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, అందువల్ల ఈ రెండు బూత్‌లను రేషనలైజేషన్ చేసి అదనపు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు కోరారు. అదే విధంగా రామాయంపేట మండలంలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో బూత్ నంబర్ 115 ఒక్కటే ఉండటంతో గ్రామ ప్రజలందరూ ఒకే కేంద్రంలో ఓటు వేయాల్సి వస్తోందని,దీంతో ప్రతి ఎన్నికల్లో భారీ రద్దీ ఏర్పడి ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కొత్త పోలింగ్ బూత్‌ను మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రామాయంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ ఆధ్వర్యంలో రామాయంపేట ఎమ్మార్వో రజిని కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ గౌడ్, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, దంతపల్లి సర్పంచ్ బాలరాజ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నవత్ రాజేంద్ర ప్రసాద్, రామాయంపేట మండల ప్రభారి రంజిత్ రెడ్డి, పట్టణ ప్రభారి గడ్డం కాశీనాథ్, అక్కన్నపేట మాజీ సర్పంచ్ వెలుముల సిద్ధరాములు, పట్టణ సీనియర్ నాయకులు రమణ, బీజేవైఎం మండల అధ్యక్షులు కన్నయ్య, నాయకులు నాగరాజు, వెంకటి, నితిన్, సంతోష్, బాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన చోట కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటు విషయంలో ఎన్నికల సంఘం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# మాతృ, శిశు మరణాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- గర్భిణులకు ప్రారంభ దశ నుంచే ఆరోగ్య పరీక్షలు
- హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, జూలై 28 (సిరి న్యూస్):**

జిల్లాలో ప్రసవాల సందర్భంగా మాతృ, శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చోటుచేసుకోకుండా అన్ని స్థాయిల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణులకు గర్భధారణ ప్రారంభ దశ నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించడం ద్వారా మాతృ, శిశు మరణాలను పూర్తిగా నివారించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇటీవల నమోదైన ప్రతి మాతృ, శిశు మరణ ఘటనను కేసు వారీగా కలెక్టర్ పరిశీలించారు. ఏ ఆసుపత్రిలో ఘటన చోటుచేసుకుంది, మరణానికి దారితీసిన కారణాలు ఏమిటి, వైద్య సేవలలో ఎక్కడైనా లోపాలు జరిగాయా అనే అంశాలపై సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్య రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. గర్భిణులను గర్భధారణ ప్రారంభం నుంచే నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని వైద్య పరీక్షలను సకాలంలో నిర్వహించాలని, హై రిస్క్ ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి తక్షణమే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు. గైనకాలజిస్టులు, వైద్యాధికారులు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గర్భిణికి, ప్రతి నవజాత శిశువుకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎంసీహెచ్) డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ శశాంక్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం వస్తే పరిశ్రమలకు పండుగేనా..?

### రసాయన వ్యర్థాల విడుదలపై స్థానికుల ఆందోళన

### కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి




**గుమ్మడిదల, జులై 29 (సిరి న్యూస్):**

గుమ్మడిదల పారిశ్రామిక ప్రాంతంలో వర్షాలు కురిసిన ప్రతిసారి పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటిని ఆసరాగా చేసుకుని కొన్ని పరిశ్రమలు తమ ప్రాంగణాల్లో నిల్వ ఉంచిన రసాయన వ్యర్థాలను, వాయు కాలుష్యాన్ని బయటకు వదులుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు, వ్యవసాయ భూములు, చెరువులు కాలుష్యానికి గురవుతున్నాయి. భారీ వర్షాలు కురిసిన సమయంలో పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో రంగు మారిన నీరు ప్రవహించడం, దుర్వాసన వెదజల్లడం వంటి పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయని చెబుతున్నారు. ఈ నీరు వర్షపు ప్రవాహంతో పాటు సమీపంలోని వాగులు, కాలువలు, చెరువుల్లోకి చేరి నీటి నాణ్యతపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. కొన్ని పరిశ్రమల నుంచి వెలువడే వాయులు కూడా వర్షాకాలంలో మరింత ప్రభావం చూపుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం తర్వాత గాలిలో దుర్వాసన వ్యాపించడం, పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. దీర్ఘకాలంలో ఇది ప్రజారోగ్యంతో పాటు పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పర్యావరణ పరిరక్షణపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాలు వ్యవసాయ భూముల్లోకి చేరితే భూసారం దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, నీటి వనరులు కలుషితమైతే పశువులు, పక్షులు, జలచరాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

### ప్రత్యేక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత పరిశ్రమల శాఖ అధికారులు వర్షాకాలంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి పరిశ్రమలో వ్యర్థ జలాల శుద్ధి కేంద్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా, శుద్ధి చేసిన నీటినే విడుదల చేస్తున్నారా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కాలుష్య నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



# నడుము జాగ్రత్త సుమా!

**మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.**










**పెద్ద సమస్యే**

నడుం నొప్పి తరచూ చూసేదే. 3050 ఏళ్ల వయసువారిలో సుమారు 20% మంది ఏదో ఒక సమయంలో నడుం నొప్పిని అనుభవించినవారే. అన్ని వృత్తుల్లోనూ గైర్హాజరీకి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ప్రపంచవ్యాప్తంగా నడుం నొప్పి సమస్య బారినపడుతున్నవారి సంఖ్య పెరుగుతూనే వస్తోంది.

**జీవనశైలి మారటంతో..**

రకరకాల జీవనశైలి అంశాలు నడుం నొప్పికి దారితీస్తున్నాయి.

**శారీరక శ్రమ తగ్గటం**

**ఊబకాయం**

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, మొబైల్ ఫోన్లు చూస్తూ గంటల కొద్దీ ముందుకు వంగటం
భంగిమకు సరిపడిన కుర్చీలు, టేబుళ్ల వంటివి వాడకపోవటం
ఇలాంటివి పెద్దవారిలోనే కాదు, పిల్లల్లోనూ నడుం నొప్పికి కారణమవుతున్నాయి.

**మహిళలకు మరింత ముప్పు**

నడుం నొప్పి ముప్పు మహిళలకు ఎక్కువ. గర్భధారణ సమయంలో శరీరాన్ని నిటారుగా ఉంచుకునే క్రమంలో భంగిమ దెబ్బతింటుంది. హార్మోన్ల మార్పులు.. ముఖ్యంగా రిలాక్సిన్ అనే హార్మోన్ విడుదల కావటం వల్ల కండరాలు, కండర బంధనాలు బలహీనమవుతాయి. కాన్పు తర్వాత తగిన వ్యాయామాలు చేయకపోతే తాత్కాలికంగా మొదలైన నడుం నొప్పి క్రమంగా దీర్ఘకాల సమస్యగానూ మారుతుంది.



పెద్ద పెద్ద బరువులు ఎత్తే కార్మికులకూ నడుం దెబ్బతినే ప్రమాదముంది.
రోజూ వ్యాయామం చేయనివారు సూట్‌కేస్, నీళ్ల బకెట్ వంటి బరువులను హఠాత్తుగా ఎత్తటమూ నడుం నొప్పికి దారితీయొచ్చు. ఇలాంటి సమయాల్లో పడే ఒత్తిడిని తట్టుకోవటానికి శరీరం సిద్ధంగా లేకపోవటం వల్ల తీవ్రమైన నొప్పి పుడుతుంది.

**కారణాలేంటి?**

సరైన పద్ధతిలో బరువులు ఎత్తక పోవటం.

**భంగిమ దెబ్బతినటం.**

వయసుతో పాటు వెన్నెముక, పూసల మధ్య డిస్కులు అరగటం. ఫలితంగా వెన్నుపాము లేదా నాడుల మీద ఒత్తిడి పడుతుంది. చుట్టుపక్కల ఎముకలు, కండరాలు, కండర బంధనాల వంటివి నాడులను ఒత్తిడి గురి చేయటమూ కారణం కావొచ్చు. దీంతో కిందికి కాళ్లలోకీ నొప్పి (సయాటికా) విస్తరిస్తుంది.
మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీలో రాళ్లు కూడా నడుం నొప్పికి దారితీయొచ్చు.

**నివారణ మార్గముంది**

బరువును అదుపులో ఉంచుకోవాలి. ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ) 25, అంతకన్నా తక్కువగా ఉండేలా చూసుకోవాలి.
క్రమం తప్పకుండా యోగాసనాలు లేదా కండరాలను సాగదీసే వ్యాయామాలు చేయాలి. ఇవి బరువును తగ్గించనప్పటికీ కదలికలు సాఫీగా సాగటానికి, భంగిమ సజావుగా, శరీరం స్థిరంగా ఉండటానికి తోడ్పడతాయి.
కడుపు, వీపు భాగంలోని కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయాలి. బరువులను సరైన పద్ధతిలో ఎత్తాలి. నడుమును తిన్నగా ఉంచుతూ.. మోకాళ్లను వంచి, చేతులతో వస్తువులను పట్టుకొని పైకి లేపాలి.
ఎత్తు మడమల చెప్పులు ధరించొద్దు. ఇవి భంగిమను దెబ్బతీస్తాయి.
సిగరెట్ల జోలికి వెళ్లొద్దు. పొగ తాగితే వెన్నెముక, కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది, దెబ్బతిన్న భాగాలు కోలుకోవటం నెమ్మదిస్తుంది.

**చికిత్స ఏంటి?**

నడుం నొప్పికి తొలిదశలో గృహ వైద్యం సమర్థంగా పనిచేస్తుంది. తగినంత విశ్రాంతి తీసుకోవటం, వేడితో కాపడం లేదా ఐస్ అద్దటం, క్యాప్‌సైసిన్ వంటి వాటితో కూడిన పూత మందులు, నెమ్మదిగా నడుమును సాగదీయటం, నొప్పి మందులు మేలు చేస్తాయి. అయితే జ్వరం, మొద్దుబారటం, సూదులతో పొడుస్తున్నట్టు అనిపించటం, కాళ్లలోకి నొప్పి పాకటం, కాళ్లు బలహీనం కావటం వంటి లక్షణాలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. శారీరక లక్షణాలను పరిశీలించి అవసరాన్ని బట్టి రక్త, ఎక్స్‌రే, సీటీ లేదా ఎంఆర్ఐ పరీక్షలు చేయిస్తారు. నాడుల ద్వారా విద్యుత్ సంకేతాలు ఎంత త్వరగా ప్రసరిస్తున్నాయో తెలిపే పరీక్ష కూడా చేయించొచ్చు. కొన్నిసార్లు పరీక్షల్లో ఎలాంటి కారణమూ బయటపడకపోవచ్చు. దీనికి చికిత్స చేయటం కష్టమవుతుంది కూడా. సాధారణంగా నొప్పి తగ్గించే, కండరాలను వదులు చేసే మందులు ఉపయోగపడతాయి. కొందరికి కొద్ది మోతాదులో కుంగుబాటు మందులూ అవసరమవ్వచ్చు. వీటితో ఉపశమనం కలగకపోతే చివరి మార్గంగా శస్త్రచికిత్స చేస్తారు.



# ఫోన్ బ్యాటరీ అపోహలు వీడండి



**స్మార్ట్‌ఫోన్లు మన జీవితంలో ఒక భాగంగా మారిపోయాయి. బ్యాంకు, ఈమెయిల్, సామాజిక మాధ్యమాల పనులన్నీ ఇప్పుడు దీంతోనే సాగుతున్నాయి. అందుకే ఎక్కడ బ్యాటరీ నిండుకుంటుందోనని తరచూ ఫోన్ల వంక చూస్తూనే ఉంటాం. అంతర్జాలంలో బ్యాటరీని సేవ్ చేసుకోవటానికి సంబంధించిన చిట్కాలకూ కొదవలేదు. అయితే వీటిల్లో చాలావరకూ కాలం చెల్లినవే. కొత్త ఫోన్లకు వర్తించవు. అలాంటి కొన్ని బ్యాటరీ అపోహల్లో నిజమెంతో చూద్దాం.**



**బ్యాక్‌గ్రౌండ్ యాప్స్ తొలగించటం**

అతి ఎక్కువగా ప్రచారంలో ఉన్న అపోహల్లో ఒకటి బ్యాక్‌గ్రౌండ్ యాప్స్‌ను రిమూవ్ చేస్తే బ్యాటరీ సేవ్ అవుతుందని అనుకోవటం. ఫోన్‌లో ఎన్ని ఎక్కువ యాప్‌లు ఓపెన్ అయ్యుంటే అంత ఎక్కువగా బ్యాటరీ ఖర్చవుతుందని చాలామంది నమ్ముతుంటారు. ఇది పాత ఫోన్ల విషయంలో నిజం కావొచ్చేమో గానీ కొత్త ఆండ్రాయిడ్, ఐఓఎస్ పరికరాలకు మాత్రం కాదు. నేటి ఆధునిక ఫోన్లన్నీ బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న యాప్స్‌ను పాజ్ చేసేస్తాయి. ఆశ్చర్యంగా అనిపించినా ఓపెన్ చేసి ఉన్న యాప్స్‌ను తరచూ తొలగిస్తుంటే ఫోన్ మరింత ఎక్కువ బ్యాటరీని వాడుకుంటుంది తెలుసా? ఎందుకంటే బ్యాక్‌గ్రౌండ్ నుంచి రిమూవ్ చేసినప్పుడు అవి మెమరీ నుంచి పోతాయి. తిరిగి ఓపెన్ చేసినప్పుడు స్టోరేజీ నుంచి రీలాంఛ్ అవుతాయి. ఇందుకు బ్యాటరీని వాడుకుంటాయి. యాప్స్ స్పందించనప్పుడు లేదా కొంతకాలం వాటితో పనిలేనప్పుడే యాప్స్‌ను బ్యాక్‌గ్రౌండ్ నుంచి తొలగించటం మంచిది.

**ఓవర్ ఛార్జింగ్**

ఫోన్‌ను అతిగా ఛార్జింగ్ చేస్తే బ్యాటరీ మీద విపరీత ప్రభావం పడుతుందనేది మరో అపోహ. దీనికి మూలం పాతకాలం ఫోన్లు. లిథియం అయాన్ బ్యాటరీలు రాక ముందు ఎక్కువసేపు ఛార్జ్ చేస్తే పరికరాలు వేడెక్కేవి. ఫలితంగా బ్యాటరీ మన్నిక కాలమూ తగ్గేది. అయితే ఆధునిక ఫోన్లలో ఓవర్‌ఛార్జింగ్ చేసినా దెబ్బతినకుండా కాపాడే యంత్రాంగాలు ఉంటున్నాయి. బ్యాటరీ పూర్తిస్థాయి ఛార్జింగ్‌కు సమీపిస్తున్నప్పుడు ఫోన్ దాన్ని ట్రికిల్ ఛార్జింగ్‌కు మారుస్తుంది. అప్పుడు బ్యాటరీ నెమ్మదిగా... డిశ్చార్జ్ అయ్యే శాతంతో సమానంగా లేదా దాని కన్నా కాస్త ఎక్కువగా ఛార్జ్ అవుతుంది. అంటే 100% ఛార్జింగ్ దగ్గరికి వస్తున్నప్పుడు ఫోన్ చాలా నెమ్మదిగా ఛార్జ్ అవుతుందన్నమాట.

**వై-ఫై, బ్లూటూత్ ఆన్ చేస్తే..**

ఫోన్‌లో వైఫై, బ్లూటూత్ ఆన్ చేసి ఉంచితే బ్యాటరీ త్వరగా నిండుకుంటుందనేది ఇంకో అపోహ. ఇది పదేళ్ల క్రితం నాటి మాట. అధునాతన టెక్నాలజీ.. మెరుగైన ఆండ్రాయిడ్, ఐఓఎస్ పరికరాల రాకతో నేడు అలాంటి ఇబ్బంది తొలగిపోయింది. వైఫై, బ్లూటూత్‌ను డిసేబుల్ చేస్తే కొద్దిగా బ్యాటరీ ఆదా కావొచ్చు గానీ పెద్ద తేడా కనిపించదు. దగ్గర్లో ఛార్జర్ ఉంటే లేదా రాత్రి పూట ఛార్జ్ చేసే అవకాశం ఉంటే ఈ ఫీచర్లను ఆన్ చేసుకుంటే ఇబ్బందేమీ ఉండదు.

**పూర్తిగా నిండుకున్నాకే..**

బ్యాటరీ పూర్తిగా నిండుకున్న తర్వాతే ఛార్జింగ్ చేయాలనుకోవటం శుద్ధ తప్పు. నిజానికి వీలైనంత వరకూ ఛార్జింగ్ సున్నాకు చేరకుండా చూసుకోవటమే ఉత్తమం. ఎందుకంటే సున్నా నుంచి ఛార్జ్ కావటానికి ఎక్కువ శక్తి అవసరమవుతుంది. నికెల్‌కాడ్మియం ఆధారిత పాత బ్యాటరీ టెక్నాలజీలు సున్నాకు చేరకపోతే తమ పూర్తి సామర్థ్యాన్ని గుర్తించేవి కావు. అందుకే అప్పట్లో పూర్తిగా బ్యాటరీ నిండుకున్నాకే ఛార్జ్ చేస్తుండేవారు. ఇప్పుడలా కాదు. లిథియం అయాన్ బ్యాటరీలకు అలాంటి సమస్యేమీ లేదు. ఛార్జింగ్ 20 శాతం కన్నా దిగువకు పడిపోకుండా చూసుకోవటం మంచిదన్నది నిపుణుల సూచన. బ్యాటరీ ఛార్జింగ్ 20 కన్నా తగ్గితే బ్యాటరీ సేవింగ్ మోడ్‌లోకి మార్చుకోవాలని కొన్ని ఫోన్లు సూచిస్తుండటం గమనించే ఉంటారు. చాలా ఏళ్ల పాటు అతిగా వాడినప్పటికీ అధునాతన ఫోన్లు కనీసం 80% బ్యాటరీ సామర్థ్యాన్ని నిలిపి ఉంచుకుంటాయి కూడా.

**థర్డ్ పార్టీ ఛార్జర్ల వాడకం**

మనం చాలావరకూ ఫోన్ కొన్నప్పుడు దాని వెంట వచ్చే ఛార్జర్‌నే వాడతాం. ఎందుకంటే థర్డ్ పార్టీ లేదా అనధికార ఛార్జర్లు వాడితే బ్యాటరీ దెబ్బతినే అవకాశముందని ఫోన్‌ను తయారు చేసిన కంపెనీలు చెబుతుంటాయి. అందుకే థర్డ్ పార్టీ ఛార్జర్లు వాడితే బ్యాటరీ క్షీణిస్తుందనే నమ్మకం ప్రబలిపోయింది. కొన్ని స్మార్ట్‌ఫోన్లు సొంత ఛార్జింగ్ ప్రమాణాలతో వచ్చినప్పటికీ చాలా ఫోన్లు యూఎస్‌బీ పవర్ డెలివరీ పీపీఎస్ వంటి ప్రమాణాలనూ సపోర్టు చేస్తాయి. అంటే కంపెనీకి సంబంధించిన ఛార్జర్ అవసరం లేదన్నమాట. కాకపోతే నాణ్యమైన, విశ్వసనీయమైన బ్రాండ్ల ఛార్జర్లు మాత్రమే కొనాలి. నాసిరకం ఛార్జర్లతో బ్యాటరీతో పాటు ఫోన్ దెబ్బతినే ప్రమాదముంది.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.